క్లుప్తంగా

దేవాలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

చందోలు(కర్లపాలెం): దేవాలయాల భూముల కౌలు బహిరంగ వేలం ఈ నెల 11న నిర్వహిస్తునట్లు కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. చందోలు గ్రామంలోని లింగోద్భవ స్వామి వారి దేవస్థానమునకు చెందిన సంగుపాలెం కోడూరు గ్రామంలోని 1.80 సెంట్లు మాగాణి భూమి, చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం చందోలు గ్రామానికి సంబంధించిన రాంబట్ల వారిపాలెం గ్రామంలోని సర్వే నంబర్ 299లో 8 ఎకరాల 19 సెంట్లు మాగాణి భూములకు కౌలు హక్కు బహిరంగ వేలం నిర్వహిస్తునట తెలిపారు. వేలం 11/7/2025 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి బగళాముఖి అమ్మవారి దేవస్థానం కల్యాణ మండపంలో జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలవారు రూ.5 వేలు ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలని సూచించారు.

భట్టిప్రోలులో గురుపౌర్ణమి వేడుకలు



భట్టిప్రోలు: భట్టిప్రోలు సాయిబాబా మందిరంలో సాయినాథ-దత్తాత్రేయ స్వామి వార్ల గురుపౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు జరిగాయి. పూజా కార్యక్రమాలను వేద బ్రాహ్మణులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ శాస్త్రయుక్తంగా నిర్వహించారు. సాయినామ ప్రచార కార్యక్రమంలో భాగంగా భక్తులు పురవీధులలో భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబాలగోపాలం ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తిప్రపత్తులు చాటుకున్నారు. రహదారుల వెంట దుకాణాలు, గృహాల వద్ద ఈ భిక్షాటన కొనసాగింది. కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్‌బాబు కార్యక్రమాలను పర్యవేక్షించగా, నిర్వాహకులు మెంటా సాంబశివరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గురువారం బాబా వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం నారాయణ సేవ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

వ్యాస పౌర్ణమి రోజున గురువులను పూజించాలి

భట్టిప్రోలు: వ్యాస పౌర్ణమి పర్వదినాన గురువులను పూజించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమరసతా సేవా ఫౌండేషన్(ఎస్ఎస్ఎఫ్) జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యన్నారాయణ తెలిపారు. బుధవారం భట్టిప్రోలులో నిర్వహించిన కార్యక్రమంలో సత్యన్నారాయణ మాట్లాడుతూ వ్యాసుడు మానవాళికి ధర్మాన్ని అందించాడన్నారు. ఆయనే మానవ జాతికి గురువన్నారు. ఆషాడ మాసంలో భాగంగా గ్రామ దేవతలకు పూజలు, సారె సమర్పిస్తున్నట్లు తెలిపారు. హిందూ ధర్మంలో స్త్రీల పాత్ర ముఖ్యమైనదని ఆది పరాశక్తి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి, కనకదుర్గమ్మ, గ్రామ దేవతలుగా కొలుస్తామన్నారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత స్త్రీలపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ నిర్వాహకులు జంజనం హేమశంకరరావు, పడమటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మురళీమోహన్‌కు భారత పద్మ ప్రతిభ అవార్డు



భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జెడ్పీ హైస్కూల్ భారత పద్మ ప్రతిభ అవార్డుకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ ఎంపికయ్యారు. మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఈ అవార్డును అందుకోనున్నారు. ఆయన ఇటీవల పాత గ్రంథాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ స్థాపించి నిరుద్యోగులకు చేసిన సేవలకు గుర్తింపుగా, విద్యార్థులకు, రిసోర్స్ పర్సన్స్‌గా ఉపాధ్యాయులకు, సీపీఎస్ ఉద్యోగులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డును అందుకోనున్న మురళీమోహన్‌ను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కర్రా అరుణకుమారి, ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వరరావు, కె.కుటుంబరావు, పంతగాని ఎస్టేట్ బాబు, శివరామకృష్ణ, వెంకటస్వామి, శైలజ, ఆశాలత, పోతురాజు తదితరులు అభినందించారు.

నాగరాజు కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



బాపట్లటౌన్: మండలంలోని కప్పలవారిపాలెం సమీపంలో గుర్తు తెలియని మృతదేహం బుధవారం సాయంత్రం లభ్యమైంది. నాగరాజు కాలువలో 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడి మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.

వైఎస్సార్‌ సీపీ మండల కమిటీల అనుబంధ విభాగాల

అధ్యక్షుల జాబితా విడుదల

చుండూరు(వేమూరు): పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చుండూరు మండల అనుబంధ విభాగాల జాబితా విడుదల చేయడం జరిగిందని నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుండూరు మండల యువజన అధ్యక్షుడు జాలాది అనిష్, మహిళ విభాగం కంచల భగవద్గీత, రైతు విభాగం ఉయ్యూరి సుబ్బారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు అంగిరేకుల నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాజులవర్తి దాసుబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మెల్లిక గంగాధర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నిజామ్ ఉద్దీన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కొండూరు కనకారావు, విద్యార్థి విభాగం వెరిచర్ల రాకేష్, పంచాయతీరాజ్ విభాగం మంచికలపూడి దాసు, సమాచార చట్టం విభాగం ఆళ్ల శ్రీధర్ రెడ్డి, వలంటరీ విభాగం చేబ్రోలు రోహిత్ కుమార్, వాణిజ్య విభాగం వెల్లంపల్లి కృష్ణకాంత్, వైఎస్సార్ యూనియన్ తాడిశెట్టి గోపి, అంగన్‌వాడీ విభాగం వల్లెపు సుశీల, కళాకారుల విభాగం పమిడికొండల రాజేష్‌కుమార్, సోషల్ మీడియా విభాగం జాలాది లోకేష్, దివ్యాంగుల విభాగం జి.మురళీమోహన్ రెడ్డి, ప్రచార విభాగం పులివర్తి వంశీకృష్ణ, బి.సాంబశివరావు నియమితులయ్యారు.



వేమూరు మండలం

వేమూరు: మండలంలో యువత విభాగం అధ్యక్షులు తలతోటి సురేష్‌బాబు, మహిళ విభాగం కట్టుపల్లి శ్రావణి, రైతు విభాగం కంచి వెంకట సాంబశివరావు నాగేశ్వరరావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ తాడిశెట్టి నరసింహారావు, జంపని పురుషోత్తం, రావూరు కోటేశ్వరరావు, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ షేక్ మౌలాలీ, వేమూరి రమేష్, విద్యార్థి విభాగం బేతపూడి సాంబశివరావు, పంచాయతీరాజ్ కొండిశెట్టి రాంబాబు, సమాచార చట్టం విభాగం దాది కాకులేశ్వరరావు, వలంటరీ విభాగం పందిపాటి జ్యోతి, వాణిజ్యం నంబూరు ప్రవీణ్, కూలీల విభాగం అమర్తలూరు వెంకయ్య, వైఎస్సార్ యూనియన్ వేమూరి దాసు, అంగన్‌వాడీ విభాగం బక్క కమలమ్మ, కళాకారుల విభాగం పందిపాటి ప్రసాద్‌బాబు, సోషల్ మీడియా తలతోటి ఉదయ్‌కిరణ్, దివ్యాంగుల విభాగం యల్లమాటి సంజీవరావు, ప్రచార విభాగం చందూరు శ్రీనివాసరరావు పేర్లు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి బుధవారం విడుదల చేశారు.

అమర్తలూరు మండలం

అమర్తలూరు(వేమూరు): పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అమర్తలూరు మండలంలోని వివిధ విభాగాల అధ్యక్షుల జాబితా కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేయడం జరిగింది నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన విభాగం కొండముది గోమంత్, మహిళ విభాగం జంపని శివపార్వతి, రైతు విభాగం చేకూరి వెంకట లక్ష్మయ్యచౌదరి, బీసీ సెల్ చందోలు కుమారస్వామి, ఎస్సీ సెల్ కంభం దిలీప్, ఎస్టీ సెల్ దేవరకొండ శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ షేక్ మలిబాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అమిరే ఎస్కేల్ బాబు, విద్యార్థి విభాగం దేవరపల్లి మనోజ్, పంచాయతీ రాజ్ విభాగం మండే నాగేశ్వరరావు, సమాచార చట్టం కె.నాగేశ్వరరావు, వలంటరీ విభాగం పులివర్తి అశోక్‌కుమార్, వాణిజ్య విభాగం ఏ శివశంకర్, ముక్కల పిచ్చియ్య, వైఎస్సార్ యూనియన్ విభాగం షేక్ బాజీ, అంగన్‌వాడీ విభాగం నలుకూర్తి స్వర్ణకుమారి, కళాకారులు చందోలు రూతమ్మ, సోషల్ మీడియా చెన్నుపల్లి గోపిచంద్, దివ్యాంగుల విభాగం పి.గోపి, ప్రచార విభాగం పి.రమేష్ రెడ్డి నియమితులయ్యారు.

భట్టిప్రోలు మండలం

భట్టిప్రోలు: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశానుసారం భట్టిప్రోలు మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు సూచనల మేరకు బుధవారం నియామకాలు జరిగాయి. యువజన వింగ్-తాతా దివ్య వెంకట అశోక్, మహిళా, రైతు విభాగాలు-జాలాది దయమ్మ, పురమా శ్రీనివాసరావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ సెల్స్-కుక్కల వెంకట్రామయ్య, జంగం వాసు, చౌటూరి రవీంద్ర బాబు, మహ్మద్ ఆగా మీర్జా తబ్రీ, కట్టుపల్లి సువర్ణ రాజు, స్టూడెంట్, పంచాయతీరాజ్, ఆర్‌టీఐ, వలంటీర్స్ వింగ్స్- గుంటూరు జ్యోతి, డి.మధుసూధన రావు, కె.శ్రీనివాసరావు, ఆకురాతి సీతారామయ్య, వీవర్స్, అంగన్‌వాడీ, కల్చరల్, సోషల్ మీడియా, పబ్లిసిటీ వింగ్స్- సంగాబత్తుని వెంకటేశ్వరరావు, కొతరపు పద్మావతి, పులివర్తి లక్ష్మణరావు, నీలా జ్ఞానేష్‌బాబు, రావుల భాస్కరరావు, వాణిజ్య, దివ్యాంగుల విభాగాలు- మద్దుల రామ్‌ప్రకాష్, దాసరి జానకిరామ్, వైఎస్సార్‌టీయూసీ విభాగం-వాకా అంకబాబులు నియమితులయ్యారు.

కొల్లూరు మండలం

కొల్లూరు(వేమూరు): పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కొల్లూరు మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు జాబితా విడుదల చేయడం జరిగిందని నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన విభాగం శొంఠి కామేశ్వరరావు, మహిళ విభాగం మంచాల వసుంధర, రైతు విభాగం బవిరెడ్డి వెంకటరామయ్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు జి.వెంకట శివ నాగేశ్వరరావు, కట్టుపల్లి సోమయ్య, గరికపాటి వీఎస్ రమేష్, మైనార్టీ సెల్ బిలాల్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ పీకా రవికుమార్, విద్యార్థి విభాగం కర్రా అశోక్, పంచాయతీరాజ్ మేకతోటి శ్రీకాంత్, సమాచార చట్టం నిమ్మగడ్డ శివ రామకృష్ణ ప్రసాద్, వలంటరీ మామిడి ధనరాజు, వాణిజ్యం చొప్పర సత్యనారాయణ, కూలీల సంఘం ఎ.సూరిబాబు, వైఎస్సార్ కార్మిక సంఘం ఈమని శంకర్, అంగన్‌వాడీ అత్తోట వరలక్ష్మీ, కళాకారుల విభాగం దాసరి వెంకటప్పయ్య, సోషల్ మీడియా మండూరు రాకేష్, దివ్యాంగుల విభాగం తోడేటి సతీష్, ప్రచారం జల్లి శ్రీనివాసరరావు నియమితులయ్యారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత



వేమూరులో క్యూర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరించిన వరికూటి అశోక్‌బాబు

వేమూరు: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల కేంద్రంలోని లక్ష్మీ గణపతి కల్యాణ మండపంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ ఆందోళన కార్యక్రమాలకు భయపడి తల్లికి వందనం డబ్బులు అరకొరగా విడుదల చేశారు తప్ప విద్యార్థులపై ప్రేమతో కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాది సుబ్బారావు, కోగంటి లవకుమార్, చందోలు డేవిడ్ విజయకుమార్, విష్ణుమొలకల వెంకటేశ్వరరావు, గుమ్మడి దానియేలు, బొల్లిశెట్టి ప్రభాకరరావు, బెల్లకొండ శివపార్వతి, గాజుల భాను ప్రకాశ్, జల్లి శ్రీకాంత్, బొల్లిముంత ఏడుకొండలు, పడమటి శ్రీనివాసరరావు, దున్నా మేరీసుబాబు, లంక శ్రీనివాసరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు బూరుగులమ్మకు అభిషేకాలు

రేపల్లె: ఆషాడ పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం పట్టణ గ్రామ దేవత బూరుగులమ్మ అమ్మవారికి శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు నందివెలుగు భాను సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభిషేకాలు అనంతరం అమ్మవారిని కూరగాయలతో శాకంబరీ దేవిగా అలంకరించటం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

రైతు సేవా కేంద్రాలలో పీఎం కిసాన్ అర్హుల జాబితా



చంపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మి



అర్హుల జాబితాను ప్రకటిస్తున్న వ్యవసాయ అధికారి మహేష్‌బాబు

రేపల్లె: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాలకు ఎంపికైన రైతుల జాబితాలను రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచటం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్‌బాబు చెప్పారు. మండలంలోని గుడ్డికాయలంక, ఉప్పూడి గ్రామాలలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాబితాలను పరిశీలించి అర్హత ఉన్న జాబితాలో పేరు నమోదు కాని రైతులు ఈ నెల 13 లోపు గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలన్నారు. రైతుల నుంచి అందిన అర్జీలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించబడునన్నారు. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి ఒక హెక్టారుకు రూ.2 వేలు, ఎకరంకు రూ.800 చొప్పున ఆగస్ట్ 15వ తేదీలోపు చెల్లించి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. పంటల బీమా పథకానికి ప్రీమియం చెల్లించటంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆశా, సరోజని, రైతులు పాల్గొన్నారు.

తగిన మోతాదులో ఎరువులు వేయాలి

వేమూరు: వెద పద్ధతిన వరి సాగు చేయు రైతులు సరైన సమయంలో కలుపు మందు పిచికారీ చేయాలని రేపల్లె డివిజన్ వ్యవసాయ అధికారి లక్ష్మి తెలిపారు. వేమూరు మండలంలోని చంపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెద పద్ధతి వరి సాగులో ఎరువులు తగిన మోతాదులో వేయడం వలన భూసారం తగ్గకుండా ఉంటుదన్నారు. రైతులు కలుపు మొక్కల నివారణకు 2, 4డీ పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్, గ్రామ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విత్తన రకాలను మార్చడం ఉత్తమం

బాపట్ల ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఉషారాణి



విత్తన శుద్ధి డెమో నిర్వహిస్తున్న బాపట్ల ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఉషారాణి

భట్టిప్రోలు: రైతులు ప్రతి రెండు మూడేళ్లకు విధిగా విత్తన రకాలను మార్చడం వల్ల పురుగులు, తెగుళ్ల ఉధృతిని తగ్గించుకుని దిగుబడిని పెంచుకునే అవకాశం ఉందని బాపట్ల ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఉషారాణి పేర్కొన్నారు. భట్టిప్రోలు 1, 2 రైతు సేవా కేంద్రాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖాధికారి బి.బ్రహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మి మాట్లాడుతూ విత్తనం ద్వారా సక్రమించే ఎన్నో తెగుళ్లను ముందుగానే నివారించుకోవాలని తెలిపారు. వ్యసాయంలో విత్తన మార్పిడి ఆవశ్యకతను వివరించారు. వ్యవసాయంలో విత్తన శుద్ధి ప్రాముఖ్యతను పద్ధతి ప్రదర్శన (డెమో) ద్వారా తెలియ చేశారు. ప్రతి రైతు బీపీటీ 5204కి ప్రత్యామ్నాయ రకాలను సాగు చేయాలని కోరారు. కౌలు రైతులు వీఆర్వోలను సంప్రదించి కౌలు రైతు గురింపు కార్డులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు కె.లక్ష్మి ప్రసన్న, టి.అఖిల, వీపీఏ రత్న రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడదాం



భట్టిప్రోలులో మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

- యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు
- కదం తొక్కిన కార్మికులు



భట్టిప్రోలులో ర్యాలీలో పాల్గొన్న కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు



వేమూరులో కార్మికుల సమ్మెలో అగస్టీన్

భట్టిప్రోలు: దేశంలో కార్మికులు, ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఉమ్మడిగా తిప్పి కొడదామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ బుధవారం భట్టిప్రోలు మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల సముదాయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఎవరితో చర్చించకుండా 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం శోచనీయమన్నారు. కార్మికులు పుర వీధులలో ర్యాలీ, కూడలిలో మానవ హారం నిర్వహించారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మికులు కదం తొక్కారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పి.మనోజ్ కుమార్, మురుగుడు సత్యన్నారాయణ, గోళ్ల నాగరాజు, సీపీఎం నాయకులు దీపాల సత్యన్నారాయణ, నాగమల్లేశ్వర రావు, శ్రీనివాసరావు, సీఐటీయూ మండల అధ్యక్షురాలు బి.రమాదేవి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల నాయకులు సుజాత, రమాదేవి, శేషుకుమారి, నిర్మల, పారిశుధ్య కార్మికులు, సీతామహాలక్ష్మి, శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన స్కీమ్ కార్మికులు, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో... దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భట్టిప్రోలు బస్టాండ్ ఆవరణలో ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేసి ఆటో కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు వి.శ్రీనివాసరావు, రమేష్, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కట్టా వెంకటేశ్వరరావు, పి.నరసింహ, ఆనందరావు, పి.సురేష్, ఆనంద్ తేజ పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె విజయవంతం

వేమూరు: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు హాని కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బొనిగల అగస్టీన్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గేట్ సెంటరు నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ బుధవారం నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వేతనాలు పొందే స్కీమ్ వర్కర్స్‌కు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ లీడర్ పి.బుసవమ్మ, పద్మావతి, లత, వై చిన్ని కుమారి, వేమూరి విజయరాజు, జె.కిషోర్, కొండయ్య కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చుండూరులో...

చుండూరు(వేమూరు): కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉమ్మడిగా తిప్పికొడదామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ అన్నారు. చుండూరు మండల కేంద్రంలో సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చుండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ర్యాలీగా బయలుదేరి, చుండూరు సెంటరులో మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దు చేయాలి, జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రయివేటీకరణ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.శ్రీమన్నారాయణ, సీఐటీయూ నాయకులు లక్ష్మి, దేవ కుమారి, శివ పార్వతి, అనిలా, రమ్య, పద్మ నారాయణ, రత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చుండూరులో మానవహారం నిర్వహించిన కార్మికులు